నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మహబూబ్‌నగర్

## నారాయణపేట

గురువారం 26 అక్టోబర్ 2023 | MAHABUBNAGAR NARAYANPET | పేజీలు : 12
THURSDAY, OCTOBER 26, 2023 | | PAGES







# లక్ష మెజార్టీతో గెలుస్తా..

- ఉద్యోగ కల్పనే సర్కారు ధ్యేయం
- అభివృద్ధిలో దూసుకుపోతున్న మహబూబ్‌నగర్
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ఆదరిస్తున్న ప్రజలు
- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- పాలకొండ నుంచి ప్రచారం ప్రారంభం



బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

ప్రజా ఆశీర్వాదం బలంగా ఉండడంతో రానున్న ఎన్నికల్లో లక్ష ఓట్ల మెజార్టీతో విజయం సాధిస్తానని ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలోని పాలకొండ నుంచి బుధవారం మంత్రి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. కుటుంబసభ్యులతో కలిసి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్ నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతున్నదన్నారు. స్థానికంగా ఉద్యోగాలు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. మ్యానిఫెస్టో ప్రజామోదంగా ఉండడంతో గ్రామస్తులు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలే తమకు ప్రచార అస్త్రాలన్నారు.

*- మహబూబ్‌నగర్‌టౌన్, అక్టోబర్ 25*



సెంటర్ స్ప్రెడ్‌లో..



వనపర్తి పట్టణంలో ప్రజా ఆశీర్వాద సభకు ఏర్పాట్లు చేస్తున్న నాయకులు

- వనపర్తి, అచ్చంపేటలో ప్రజా ఆశీర్వాద సభలు
- గులాబీ బాస్‌కు స్వాగతం పలికేందుకు పక్కా ప్రణాళిక
- జనసమీకరణ చేపడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి, విప్ గువ్వల బాలరాజు
- సీఎం కేసీఆర్ రాకతో ఉమ్మడి జిల్లాలో రాజకీయ వేడి
- 'కారు' జోరుకు కొట్టుమిట్టాడుతున్న 'హస్తం' పార్టీ
- అభ్యర్థులెవరో తెలియక 'కమలం' నేతల్లో గుబులు

పాలమూరు జిల్లాలో గులాబీ బాస్, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పర్యటించనున్నారు. అచ్చంపేట, వనపర్తి నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభల్లో గురువారం సీఎం కేసీఆర్ పాల్గొననున్నారు. అభివృద్ధి ప్రదాతకు ఘనంగా స్వాగతం పలికేందుకు బీఆర్ఎస్ నేతలు పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. వనపర్తిలో వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, అచ్చంపేటలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు జనసమీకరణ చేసేందుకు కార్యకర్తలు, నాయకులకు దిశానిర్దేశం చేశారు. మండలాల వారీగా కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేసి సభకు లక్ష మంది వరకు తరలించాలని సూచనలిచ్చారు. ఇదిలా ఉండగా, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సీఎం కేసీఆర్ పర్యటన చేపడుతుండడంతో రాజకీయాలు వేడెక్కాయి. బీ ఫారం అందుకున్న అభ్యర్థులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలు 'కారు' జోరుకు తట్టుకోలేక కొట్టుమిట్టాడుతున్నారు. ఆ పార్టీ నేతల నుంచే అసమ్మతి సెగలు తగులుతుండడంతో ఏం చేయాలో పాలుపోవడం లేదు. కాగా, అభ్యర్థులెవరో తెలియక కమలం పార్టీ నేతల్లో గుబులు మొదలైంది. ఎవరికి వారు తాము పోటీలో ఉంటామని ప్రకటించుకుంటుండడంతో ప్రతిపక్ష పార్టీల నాయకులు ఎవరికి మద్దతివ్వాలో తెలియక అయోమయంలో ఉన్నారు.

*- మహబూబ్‌నగర్, అక్టోబర్ 25 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

# నేడు పాలమూరుకు దళపతి





ఎన్నికల ప్రచారంలో భాగంగా మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

## గడపగడపకూ సంక్షేమం

- మరింత అభివృద్ధికి ఆశీర్వదించండి
- కాంగ్రెస్‌కు ఓటేస్తే చీకటిరోజులు
- మాయమాటలను నమ్మి మోసపోవద్దు
- నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి
- మరికల్, ధన్వాడలో ఎన్నికల ప్రచారం

వివరాలు 8లో..



బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

## ప్రతి కార్యకర్తకూ గుర్తింపు

- ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేయాలి
- జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి
- బీఆర్ఎస్‌లోకి 125 మంది కార్యకర్తలు

8

మ్యానిఫెస్టోతో ప్రతిపక్షాలకు

## మైండ్‌బ్లాంక్

- పేదలు, మహిళలకు

పెద్దపేట : ఎమ్మెల్యే చిట్టెం

8

